

# చెదిరిన దేవత

వై. ఇందిరాదేవి

పద్మా! ఓ పద్మా!

ఉలిక్కి పడింది పద్మజ

అంతవరకు శేఖర్‌ను గూర్చి ఆలోచనలో మునిగివున్న తనకు అమ్మ పిలుపు వినపించక పోయేసరికి తనలోలానే చిన్నగా నవ్వుకుని "వస్తున్నానమ్మా, ఏం అమ్మా! ఎందుకు పిలిచావు" అని గోముగా తల్లి దగ్గరకు చేరింది.

ఏంలేదు తల్లీ: ఈరోజు నిన్ను చూడ్డానికి విశాఖపట్నంనుంచి సీతాపతిమామయ్య బావ వస్తున్నారమ్మా! త్వరగాలే! స్నానానికి నీళ్ళుపెట్టింది సుబ్బులు. ఆ చీర కట్టుకో. నాన్నగారు కొత్తరకం అంటూ తీసుకువచ్చారు రాత్రి. లేతల్లీ వాళ్ళు వచ్చేసరికి నీవుయింకా ఇలానే ఉంటే బాగుండదు. ఎంత బావ అయితేమాత్రం నీ అవతారంచూసి ఏమనుకుంటాడో చెప్పమ్మా! లే...నా తల్లి విడదూ! అని వెంటనే సమాధానంకోసం చూడకుండా తనపనిలో నిమగ్నమై పోయింది కాంతమ్మ.

అమ్మాయ్! ఓసేవ్! ఇంకా అలానే ఉన్నావేమిటే, మీ నాన్నగారి గారంనిన్ను ఇంతవరకు తెచ్చింది. నిన్ను అనిమాత్రం ప్రయోజనం ఏమిటి.

హఠాత్తుగా ఉవ్వెత్తుగా వచ్చే కూతురి ఎక్కిళ్ళనీ, దుఃఖాన్నీ చూసి అలాప్రూన్పడి పరిస్థితి అర్థంగాక తెల్లబోయిందికాంతమ్మ.

"ఎందుకేడుస్తున్నావమ్మా?" అని దగ్గరకు తీసుకుంది, ఈపెళ్ళి నాకిష్టంలేదమ్మా! బావను చేసుకోనమ్మా" అని వలవలాఏడ్చే పద్మమీదకోపం, జాలికూడా కలిగికాంతమ్మ హృదయాన్ని నలిపివేశాయి. అయినాకార్య దీక్షతకల కాంతమ్మ, ఈ సంబంధంతప్పితే రక్తసంబంధాన్ని వదులుకోవాలి. అమెరికా నుండి తిరిగివచ్చిన మేనల్లుడు తన్కవ కట్నానికి దొరకటం అదృష్టంగా భావించిన కాంతమ్మ ముఖం కళావిహీనమే అయింది. అయినా కూతురి మంకుపట్టు ఆమెకు తెలియందేమీకాదు. అంతా భగవంతునిదే భారం అని ఎంతో తల్లడిల్లిపోయింది.

ఏమో ఇష్టాయిష్టాలన్నీ నాన్నగారితో చెప్పుకో. అయన మాటకి ఎదురుచెప్పే పాటిదాన్నికాదు నేను, అంటూమిగతాపనులు యాంత్రికంగా చేసుకోటానికి ఉపక్రమించింది కాంతమ్మ

పనులు జరుగుతున్నా కాంతమ్మ హృదయంలో ఎన్నో కుశంకలుబయలుదేరాయి. "పద్మజ...పద్మజ ఎందుకింత నిష్కర్షగా చెప్పింది. మరి...ఎవరినైనా ప్రేమించిందా? అలానే అవుతే! ఓ భగవంతుడా... ఏమిటీ పరీక్ష...అన్నగారికి ఏమిచెప్పాలి? పుట్టింటి ఆశ వదులు కోవాల్సిందేనా?

నా ఆలోచన నిజమవుతే పద్మజీవితం ఏమవుతుంది పరువు, ప్రతిష్ట ఏమైపోవాలి? ఉన్న ఒక్కకూతురిమీదా ఆశవదులు కోగలమా...ఏడు కొండలవాడా! నీదే భారం. అమ్మాయిని దారిలోకి తీసుకువచ్చే భారం నీకే అప్పచెబుతున్నాను తండ్రీ! నీ అనుమతి ఎల్లా ఉందోకదా! నాఆశ, నిరాశ చేయకంటూ వెంకటేశ్వరుని పటంముందు నిమీలిత నేత్రాలతో ధ్యానిస్తోన్న కాంతమ్మను చూసి రామనాధంగారు.

'ఎవరొచ్చారో చూడు కాంతం' అనేసరికి తొట్రుపడి కళ్ళు తుడుచుకుంటూబయటికి వచ్చింది. అప్పటికే అన్నా, ఒదినా, మేనల్లుడితోసహా బండిదిగి సామాను వరండాలో పెట్టిస్తున్నారు

అన్నయ్యా! కులాసాగా ఉన్నావా? కాళ్ళుకడుక్కో! వదినా లేవండి' అని తన తత్తరపాటు నిగ్రహించుకుంటూచెబుతున్న కాంతమ్మ వదనంలోని విషాద రేఖల్ని, ఆలోచనలలో సుళ్ళుతిరిగిన కనుబొమల్ని చూసి ఇంతలో ఏమొచ్చిందా అని గాభరా పడుతున్నారు లోలోపల రామనాధంగారు.

పద్మజా! రా అమ్మా!...అనికాంతమ్మ ముత్తయిదువలు, అధునాతనంగా అమర్చబడిన చావడిలోనికి తీసుకువచ్చి కూర్చోపెట్టారు.

లావణ్యం అంతా పద్మజలోనే సృష్టించాడా బ్రహ్మ అన్నట్లు అపరంజిబొమ్మలా అధునాతనంగా, హుందాగానున్న పద్మకు చిన్ననాటి పద్మకు పోలికేలేదు. తను ఇంత కాలానికి కదా చదువులు. విదేశాలు అంటూ దేశం విడిచి స్వదేశంలో పద్మను వదిలి వృధా కాలయాపన చేశానే అనే చింతన కలిగింది మోహన్‌కి ఆ నిముషంలో. ఐనా ఇక పద్మజ నాదే నా పద్మజ నిజంగా పద్మంలోంచి ఉద్భవించిన అపర లక్ష్మియే గదా! పద్మాలతో పూజించే లావణ్యాలు, అంతకు మించిన సౌశీల్యము, ముద్దబంతిలా మనోహరంగా ఆకట్టుకొనేశక్తి అబ్బా ఎంత అదృష్టవంతుడినోకదా! అన్న ఆలోచనల్లో తదేకంగా పద్మజవంకే చూడడం మొదలుపెట్టాడు. పద్మజ ఒక్కసారీఅతనివైపు చూడలేదు చిన్ననాటి బావకదూ! అయినా ఈ పెద్దవాళ్ళు మళ్ళీ పెళ్ళిచూపులంటూ మొదలుపెట్టారుగానీ బావ, మరదళ్ళ మధ్య చూపులేమిటి? అదే అమెరికాలో అయితే...అది అంతా...ఆ దేశ నాగరికతే! మన దేశ సాంప్రదాయంవేరు ఉరవళ్ళ ద్రొక్కే గోదారి వరదలాంటి హృదయ వేదనలకు సాంప్రదాయాలు అనే ఆనకట్ట లేకపోతే చేజేతులా ఎందరి జీవితాలు నాశనమైపోవు? పెద్దలు చేసేవన్నీ

భవిష్యత్తుకు పునాదులేగదా, అని తనలో తనేసరిపెట్టుకొంటున్న మోహన్‌కి అమ్మాయి పద్మజ ఎలావుంది అన్న సీతాపతిగారి మాటలు అడ్డుకోకపోతే తన ఆలోచనలు. అభిప్రాయాలు కవితావేశాన్ని పొందవు! మోహన్ సన్నగా చిరునవ్వు నవ్వాడు. "మీ ఇష్టమే నా ఇష్టం" అన్నాడు. మోహన్‌తండ్రి కొడుకువైపు సగర్వంగా నిండుగా చూశాడు.

"బావా! మిగతా విషయాలు.'

"ఏమిటోయ్! అలా అంటావు. నీకు మాత్రం ఎవరున్నారు మేనల్లుడు ఒప్పుకున్నాడు. అల్లుడవబోతున్నాడు మా అభ్యంతరం అంతకన్నా లేదు. ఇంక ఆలోచన దేనికి. కట్నకానుకల విషయం మాట్లాడుకోవాలా? తొందరలో ముహూర్తం పెట్టి ఏర్పాటుచేసి లగ్నపత్రిక పంపుతావా!అ... అంతేమరి. ఈరాత్రికే విశాఖపట్నంవెళ్ళాలి అన్నాడు సీతాపతి

"బావా! నీ మాటకు అడ్డు వచ్చాను. నాకుమాత్రం ఎవరున్నారు. ఉన్న పది ఎకరాలభూమి, ఈ బంగళా పద్మజకు వరకట్నంగా ఇచ్చేస్తాము. తోటలమీదవచ్చే ఆదాయంతో మా జీవితాలు వెళ్ళమారిపోతాయి కాని పద్మజను విడిచి మీ చెల్లెలు ఒక్కక్షణం ఉండలేదు, అల్లుడు ఇక్కడే ఉండిపోయి, ఇక్కడే హాస్పిటల్ నిర్మించి డాక్టరుగా తనవిధి నిర్వర్తించుకోవటానికి మేమెంతో సహకరిస్తాము. ఇది మా మనసులోవుండే చిరకాల అభిప్రాయం దీనికి నీవుకూడా సమ్మతిస్తే మేము ఎంతో అదృష్టంగా భావిస్తాము అన్నారు రామనాథంగారు.

సీతాపతి అదిరిపడ్డాడు.

"అబ్బే! అదెలా వీలవుతుంది బావా. పెంచిన మమకారం నీకెలాటిదో నాకూ అంతేకదా. కొడుకు మాకళ్ళముందు లేకుండా మేం మాత్రం బ్రతగ్గలమా అన్నాడు.

వాళ్ళాశించిన ఫలితం లభించిక పోవడంతో ఖిన్నులయ్యారు రామనాథంగారు.

ఆ సంభాషణ చాటునుండి వింటున్న కాంతమ్మ వదనంలో కారు మేఘాలు ఆవరించాయి. చల్లని పిల్లవాయువు తగిలితే వర్షించటానికి సిద్ధంగా కన్నులు రెపరెపలాడుతున్నాయి

ప్రక్కనుండి వింటున్న పద్మజముఖం వేయిదీపాలు వెలిగించినంత కాంతివంతమయింది తను ఆశించిందికూడా అదే! ఇంత తొందరగా ఈ సమస్య పరిష్కారం అవుతుందన్న ఆశకలుగలేదు నాన్న ఎంత మంచివారు. వెళ్ళి పాదాభివందనం చేయాలన్న కోరికకల్గింది. ఎలా?...బావఅక్కడే ఉన్నాడు. ఎలా? లేడివలే తనగదిలోకి వెళ్ళి తలుపులు వేసికొంది. శేఖర్! నిన్ను నేను అన్యాయం చేయను శేఖర్! అనుకుంటూ శేఖర్ ఫోటోను తన అక్కున చేర్చుకుంది.

పెద్దలను ఎదిరించి అయినా తను ఇప్పుడు శేఖర్‌ను వివాహం చేసుకోగలదు మేనరికం అనేబాధా, భయం తనకిప్పుడు లేవు ఇంతకాలం అమ్మా, నాన్నకోసం తన జీవితాన్ని దుఃఖభాజితం చేసుకోడానికి కూడా నిశ్చయించుకుంది. ఇంక తనకా బాధా, భయంలేదు. పరమేశ్వరుడు నాయందున్నాడు. "భగవాన్...నీ లీలావిలాసాలలో ఒకభాగమైన నా జీవితం శేఖర్‌తో కలిపి సుఖాంతంచేయి తండ్రీ!" అని ఆ గదిలోని దేవుని విగ్రహంవద్దనున్న కుంకం తీసుకొని నుదుటిని దిద్దుకుంది.

పద్మజకు ఎక్కడా మనసు నిలవడం లేదు. శేఖర్‌తో ఈ విషయాలు ఎపుడు చెబుదామా అని తహతహలాడి పోతోంది. కాని ఎలా? తనను కాలేజీకి రెండురోజుల వరకూ వెళ్ళవద్దని నాన్నగారి ఆజ్ఞముందే అయింది. పరీక్షలు దగ్గిర పడుతున్నాయి. ఈ బి.ఏ. పూర్తయితే ఇక తనకు మరే ఆటంకమూ ఉండదు

శేఖర్, పద్మజ ఒకే కాలేజీలో బి ఏ. చదువుకుంటున్నారు, వారిద్దరూ కాలేజీకి వస్తే, ఒకరినిమించి ఒకరు పట్టుదలగా చదివేవారు. ఒక్క చదువు విషయంలోనే కాక ప్రతి కార్యక్రమంలోనువారేముందుండేవారు. ఆదీక్ష, ఆ పట్టుదలలే కాలక్రమేణా వారి అనురాగానికి నాందీ ప్రస్తావన పలి

(మిగతా 27వ పేజీలో)


# ఆదర్శ డ్రస్ ప్యాలెస్

( బసంత్‌టాకీసు ప్రక్క ), లింగంపల్లి, హైదరాబాద్

అన్ని రకముల సాంఘిక, చారిత్రాత్మక, జానపద, పౌరాణిక నాటకములకు

## డ్రస్ అండ్ మేకప్

సరసమైన కిరాయికి దొరకును ఇంకా మైక్, లైటింగ్, రంగస్థలాలంకరణ వస్తువులు, నటీనటులు కూడా అవుసరమైనపుడు ఈక్రింది వారితో సంప్రతించండి!

నివాసము :
ఇంటి నెం 2–2–1121,
Opp· శంకర్‌మఠ్‌లేన్.
నల్లకుంట, హైదరాబాద్, ఆం.ప్ర.

ప్రొప్రైటర్ :
టి.ఎస్. పార్థసారధి

(6వ పేజీ తరువాయి)

కాయి. ఇక ఆ మమతలు ఒకరిని వదిలి ఒకరు ఉండలేని స్థితికి తీసికొనివచ్చాయి ఫీరి వనువు కొందరికి ఈర్ష కలిగించింది కూడా! కాని ఎవరూ రామనాధంగారితో చెప్పే సాహసం చేయలేకపోయారు. సంఘంలో ఆయన మంచితనం, పలుకుబడి అలాంటిది. పద్మజ సంతోషంతో లేడిలా గెంతుతూ, కోకిలలా కూనిరాగాలు తీస్తూ తన్మయత చెందింది. ఎప్పుడు తెల్లవారుతుందా. ఈ సంతోషకర వార్త శేఖరుకు ఎపుడు చెబుదామా అనేఆలోచనతో క్షణాలు యుగాలుగా గడిపింది.

ఆ మర్నాడు రానేవచ్చింది. ఎవరి ముఖాల్లోనూ కళాకాంతులులేవు. ఇల్లరికంలో వారికున్న సుస్థిరమయిన అభిప్రాయాలకు రామనాథం దంపతుల బాధకు అంతులేదు. పోనీ అమ్మాయిని అక్కడికే పంపుదామా అంటే కమలమ్మ వాగ్దాటికి తట్టుకోలేదు. తెలిసితెలిసి గొంతుకోయడానికి రామనాధంగారి మనస్సు అంగీకరించలేదు. ఏడుస్తున్న కాంతంను చూసి "పిచ్చిదానా ఇంతమాత్రంగా నీవు పుట్టింటిఆశవదులుకోనక్కరలేదు. మీ వదిన సంగతితెలుసుగా! అయినా మనకున్న యావదాస్తితో మంచి సంబంధంతెచ్చి అమ్మాయిని ఒక ఇంటిదాన్ని చేయిగలనులే: పద్మ అనాకారి, అక్షరకుక్షి కాదుగా! మన స్తోమతకు తగ్గట్టుగా సంబంధం తేలేసనా నీభయం. మేనరికం అంటూ ఉందని ఇంతకాలం ఓపిక పట్టాము. అయినా అమ్మాయికి వివాహం కాదా! కళ్ళసద్దుకు చేసుకుంటాడు మన బంగారు తల్లిని. భగవంతుడు ఎవరితో ఎలా ముడిపెట్టడానికి పూనుకొన్నాడో? ఆయన లీలలు ఎవరికి అర్థమవుతాయిమనం కేవలం ఆయన ఆజ్ఞలు పాలించే వారిమే సుమా! సరేకాని! అమ్మాయి నిన్నటినుండి నాకు కనిపించలేదు. సిగ్గుతో ఏమూల దాగివుందో? అయినా అమ్మాయి అభిప్రాయం తెలుసుకొనుట మంచిదేమో."

"అమ్మా...పద్మజ ఒక్కసారి ఇలా రా అమ్మా" అని పిలిచారు రామనాధం గారు.

"ఏం నాన్నా ఎందుకు పిలిచారు? మీరు ఇవాళపొలం వెళ్ళలేదే నాన్నా. చాలా ఆలస్యం అయింది. ఒంట్లో బాగుండలేదా" అంటూ దగ్గరకు వచ్చింది.

"ఇలా చూడుతల్లీ! నీకీ వివాహంఇష్టమేనా?బావనచ్చాడా?" అంటూ తనమనస్సులోనుండే బాధ వ్యక్తీకరించక అమ్మాయి అభిప్రాయ సేకరణమొదలుపెట్టారుఆయన అమ్మాయి అంగీకరించినట్లయితే భగవంతునిపై భారంవేసి కూతురి భవిష్యత్తుగూర్చి అయినా తమ కోర్కెలను, తమలోనే ఇముడ్చుకుని, మనస్సుమార్చుకుని స్థిరనిర్ణయానికి వచ్చారు.

ఏదో చెప్పాలనుకుంటూ సిగ్గుపడుతున్న పద్మనుచూచి "ఎందుకమ్మా సిగ్గుపడుతున్నావు.సందేహించకచెప్పుతల్లీ" అన్నారు రామనాధంగారు.

ఎలా చెప్పాలో పద్మజకు మాటలురాక బొటనవ్రేలితో నేలనురాస్తూవుండిపోయింది ఆలోచిస్తూ. ఈ పరిణామాలు ఎలా మారుతాయో! తననింతవరకూ శేఖర్ చెప్పమని బలవంతం చేసినా. అమ్మా, నాన్నముఖాలు చూచేసరికి చెప్పలేకపోయేది. తనను చేపట్టటానికి శేఖర్ కుటుంబానికి ఏ విధమయినా అభ్యంతరంలేదు. తనేఇంతకాలం చెప్పలేక పోయింది. ఈ అవకాశంమరలా రాదు చెప్పాలి...ఎలా అయినా చెప్పాలి.

"చెప్పమ్మా, సిగ్గెందుకు చెప్పు తల్లీ" అన్నారు ఆయన వాత్సల్య పూరితంగా చూస్తూ.

"నాన్నా!...మరి"

ఊఁ చెప్పూ అన్నట్లు చూశారుఆయన. పద్మజ ఒకసారి గుండెనిండా ఊపిరి పీల్చుకుంది. ఒకసారి శేఖర్ చిరునవ్వుముఖాన్ని తలుచుకుంది. తలంచుకుని—

"నాకీ పెండ్లి ఎంతమాత్రమూ ఇష్టం లేదునాన్నా. అమ్మకు చెప్పాను. కానీ అమ్మ నామాట వినిపించుకోలేదు."

కాంతానికి కోపం కలిగించే విషయం ఏమిటో పద్మజ చెప్పలేని వాస్తవం చాలా వరకు అర్థంచేసుకున్నారు రామనాధంగారు


శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒకవేళ మీరు చిన్నతనములో చెడుగా తిరిగినను లేక వయసు దాటిన కారణంగా బలహీనతగా మరియు అనేక విధములుగాను సాధారణమైన మందులనుతీసుకొనుట వలన రోగము నయముగాక విసుగుచెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన డా॥ రాయ్ గవర్నమెంట్ రిజిష్టర్డ్ సెక్స్ స్పెషలిస్టు చాలా విధములైన గుప్త రోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవ్వనమును మరల 24 గంటలలోపొంది తమజీవితమునుసుఖవంతముచేసుకొనుడు,

నరములయొక్క బలహీనతకు మందువల్లనేకాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలనకూడా బాగుచేయబడును, దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.
సంప్రదించు సమయము: ఉ॥ 8-00 నుండి 1 గం॥, సా॥ 4 నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1 వ అంతస్థు, సెంట్ మేరీస్‌రోడ్, మనోహర్ టాకీస్ సమీపమున,
సికిందరాబాద్

''ఇంతకీ మీ కాలేజీలో ఎవరినైనా ప్రేమించావా?''

అవునన్నట్లుపద్మజతలూపింది. వివాహం చేసుకుంటానని మాటయిచ్చాను నాన్నా. చాలా మంచివాడు. కాలేజీలో అన్నిటిలోను అతను ఫస్టు''

మనవాళ్ళేనా_వారి సాంప్రదాయంఏమిటి

తండ్రి సుముఖంగా ఉన్నాడన్న విషయాన్ని పసిగట్టింది పద్మజ. తెలుసునాన్నా అంటూ మిగతా విషయాలు చెప్పడం మొదలు పెట్టింది.

మనవాళ్ళే...రామవరం ... అతను మా క్లాసే. శేఖరు అని కృష్ణారావుగారి అబ్బాయి. ఆ రోజునాటిక పోటీలలోనాతో సమంగా ప్రయిజు తీసుకోలా అతనేనాన్నా''

ఎవరబ్బాయి?

కృష్ణారావా? రామవరమా? ఒకవేళ ఈ కృష్ణారావే తనచిన్ననాటి స్నేహితుడు అయితే:_

అబ్బ: ఈ ఆడవాళ్ళతో ఇదే బాధ నోటిలోంచి మాటరావడం తరువాయి పట్టుకుంటారు. మరి...తప్పుతుందా తమ ఆజ్ఞయితే . సరే అమ్మాయికాలేజీకి వెళ్ళిందా? అహా...అయితేనేవస్తా....

శేఖర్ కలుసుకుని విషయాలు సేకరించి సంతృప్తితోనిండిన హృదయంతోతొందరతొందరగా ఇంటికివచ్చి రామవరం ప్రయాణం ఏర్పాట్లు చూసుకోవడం మొదలు పెట్టారు.

భర్త కంగారుచూచి నా తల్లికి కళ్యాణ సమయం వ్రోసుకువచ్చింది, అని అనుకుంటూ రామనాధంగారి ప్రయాణఏర్పాట్లను సహకరించి ఏమండోయ్!

అమ్మాయికి ఇష్టమయిన సంభంధం. మరల ఇల్లరికం అంటూ చెడగొట్టుకురాక ...మరి...రామనాధంగారి తీక్షణచూపుతో ఏంలేదండీ! గుర్తు చేసానంతే అంది కాంతమ్మ.

నాకు మాత్రం తెలియదూ నీవు వేరే చెప్పాలా!.. ఆ...చంద్రయ్యను బండి సిద్ధంచేయమనూ! తిరిగి రేపు వచ్చెయ్యాలి అని గబగబా తన పనిలో నిమగ్నమై చేయవలసిన పనులు కూలీలకు చెప్పిబండి ఎక్కినరామనాధంగారిని సందుమలుపు తిరిగేదాకచూస్తూనే ఉంది కాంతమ్మ.

అన్నీ తెలుసుకున్న పద్మ ఆనందానికి హద్దేలేదు. పురివిప్పిన నెమలిలా ఉల్లాసంతో ఊగిపోయింది.

కూతురి ముఖంలోని క్రొత్త వెలుగును చూచి మురిసిపోయింది కాంతమ్మ.

* * *

రామనాధంగారి కేకతో ఏమయింది? కాయా? పండా! అన్న కాంతమ్మ మాటలు ప్రక్కగదులోంచి తల్లీ, తండ్రి. సంభాషణ వింటున్న పద్మజ హృదయంలో వేయిరెక్కలపరుగెత్తినంతకంగారుపుట్టింది.

మన సంబంధం కాదనే వారెవరే? లక్షణంగా ఒప్పుకున్నారు. పిల్లను కూడా చూసుకోనక్కర్లేదన్నారు. విషయాలు తెలిసిన కృష్ణారావు తమ అభ్యంతరం ఏమిలేదు. ముహూర్తం పెట్టించమన్నారు. ఈ శ్రావణ మాసంలోనే! ఇల్లరికంఅల్లుడు కాదు సుమా!...ఉ... అమ్మాయికి చెప్పు. పిచ్చిపిల్ల ఎంతతల్లడిల్లి పోయిందో? ఈ తోటలోకివెళ్ళిందని గ్రహించిన కాంతమ్మ ఆనందానికి అంతులేదు.

* * *

వివాహమంటపం ఎంతో చక్కగా అలంకరించబడింది, అతిధి మర్యాదలు ఎంతో సాంప్రదాయ బద్ధంగా, ఏగొడవలు రాకుండా చూడముచ్చటగా, ఓహో అనేట్లుగా జరుగుతున్నాయి. మండపం మీద నున్నవధూవరులు ముసిముసిగా నవ్వుకున్నారు.

ఆ మర్నాడు రాత్రిసిగ్గుతోతల వంచుకు వస్తున్న పద్మజనుచూచి అమ్మాయిగారికి ఇంతసిగ్గేమిటబ్బా!.... అయినానీ వంత పట్టుదలగలదాని వనుకోలేదుసుమా! మీ అమెరికా బావనే చేసుకుంటావనుకున్నాను ఈ దీనుడు నీ అమెరికా బావముందు ఏం కనిపిస్తాడు'' అన్నాడు నవ్వుతూ శేఖర్.

పద్మజ ముఖంలో అరుణ రేఖలు ఉదయించి సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కాయి. శేఖర్ మాటలకు ఎంతో కుంచించుకుపోయింది.

ఛ...ఛ...నేమా రకేనేఅన్నాను అంత మాత్రంలోనే...నీ మనసు నాకు తెలియదూ?...

అనురాగంతో అతనికి నమస్కరించుచున్న పద్మజనుచూచిలేవదీసి గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు శేఖర్.

వీరికలయిక చూచిన చందమామ సిగ్గుతో చల్లగా మేఘాలచాటుకు జారుకున్నాడు. ★

